---

ఎందుకు చెంతకు వస్తావో ఎందుకు చెయి వదిలేస్తావో స్నేహమా.. చెలగాటమా..

ఎపుడు నీ ముడి వేస్తావో ఎపుడెలా విడదీస్తావో ప్రణయమా.. పరిహాసమా..

శపించే దైవమా దహించే దీపమా ఇదే నీ రూపమా ప్రేమా..

పిలిస్తే పాపమా..కలిస్తే కోపమా గెలిస్తే నష్టమా ప్రేమా..

ఈ కలతా కాలే మమతా మరపురాని స్మృతులలోనే రగిలిపోతావా మరలిరాని గతముగానే మిగిలిపోతావా

రెప్పలు దాటవు స్వప్నాలు చెప్పక తప్పదు వీడ్కోలు ఊరుకో ఓ హృదయమా

నిజం నిష్టూరమా తెలిస్తేస్తే కష్టమా కన్నీటికి చెప్పవే ప్రేమా

పిలిస్తే పాపమా..కలిస్తే కోపమా గెలిస్తే నష్టమా ప్రేమా

వెంట రమ్మంటూ తీసుకెళ్తావు నమ్మివస్తే నట్టడవిలో విడిచిపోతావు

జంట కమ్మంటూ ఆశ పెడతావు కలిమి ఉంచే తెలివి తుంచే కలహమవుతావు

చేసిన బాసలు ఎన్నంటే చెప్పిన ఊసులు ఏమంటే మౌనమా.. మమకారమా..

చూపుల్లో శూన్యమా గుండెల్లో గాయమా మరి వేదించకే ప్రేమా..

ఎందుకు చెంతకు వస్తావో ఎందుకు చెయి వదిలేస్తావో స్నేహమా.. చెలగాటమా..

ఎపుడు నీ ముడి వేస్తావో ఎపుడెలా విడదీస్తావో ప్రణయమా.. పరిహాసమా..

www.telugulyrics.org